# బీఆర్‌ఎస్‌లో యువత చేరిక

**కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చేరిన మహిళా మోర్చా చేగుంట మండల కార్యదర్శి**



కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న చేగుంట మండల బీజేపీ మహిళా మోర్చా మండల కార్యదర్శి రమ్య, యువకులు



కొత్తప్రభాకర్‌రెడ్డిని కలిసి మద్దతు తెలుపుతున్న మెదక్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములు

చేగుంట, నవంబర్ 20 : రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెందుతుందని ఎంపీ, బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డి అన్నారు. చేగుంట, నార్సింగి మండలాల్లో రోజు రోజుకూ బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. చేగుంట మండల బీజేపీ మండల మహిళ కార్యదర్శి, చందాయిపేట గ్రామ 9వార్డు సభ్యురాలు రమ్యరవితో పాటు గ్రామానికి చెందిన 20 మంది యూత్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సుదర్శన్, దినాకర్, ఉదయ్,కిరణ్, ప్రవీణ్, స్వామి, బాబు, రాజు, శ్రీకాంత్, రామ్‌జీ, మహేశ్, సామ్యూల్, రమేష్, రవి, సురేశ్‌లతో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మక్కరాజిపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు 30 మంది కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల నాయకులు నాయిని రాజిరెడ్డి ఆధ్వర్యంలో మాసాయిపేట మండల బీజేవైఎం అధ్యక్షుడు సంపత్‌గౌడ్ తో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. మెదక్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములుతో పాటు పలువురు పద్మశాలీలు ప్రభాకర్‌రెడ్డిని కలిసి మద్దతు తెలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, రజనక్ ప్రవీన్ కుమార్, సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కుమ్మరిశ్రీనివాస్, ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, బండి విశ్వేశ్వర్, తదితరులు ఉన్నారు.



ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వేములఘాట్ నుంచి తరలివస్తున్న మహిళలు, నాయకులు

## వీధులన్నీ గులాబీమయం

గజ్వేల్ అర్బన్, నవంబర్ 20 : గజ్వేల్ –ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోతో గల్లీ గల్లీలో గులాబీదండు గుప్పుమన్నది. ఆయా వార్డుల కౌ న్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మల్లన్నసాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీవాసులు, ఆయా గ్రామాల్లో మహిళలు, పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా తరలివచ్చారు. దీంతో వీధులన్నీ గులాబీమయంగా మారాయి.



6వ వార్డు నాయకులు, కార్యకర్తలతో తరలివస్తున్న కౌన్సిలర్ బబ్బూరి రజిత

## చేగుంట,నార్సింగిలో ముమ్మర ప్రచారం

చేగుంట, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా చేగుంట,నార్సింగి మండలాల్లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. సోమవారం చేగుంటలో బీఆర్‌ఎస్‌నాయకులు ఇంటింటా ప్ర చారం నిర్వహించగా, నార్సింగిలో ఎంపీపీ చిందం సబీతా రవీందర్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నార్సింగి ఎంపీపీ చిందం సబీతారవీందర్, ఎంపీటీసీ సత్యనారాయణ, పట్టణశాఖా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సదీప్‌గౌడ్, చేగుంటలో ఎర్ర యాదగిరి, సోమ సత్యనారాయణ, దశరథ, లక్ష్మణ్, జర్నల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



చేగుంటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సోమ సత్యనారాయణ తదితరులు



నార్సింగిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ చిందం సబితారవీందర్, ఎంపీటీసీ సత్యనారాయణ

## కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్**



ర్యాలీలో చైర్మన్ రాఘవేందర్ గౌడ్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి

తూప్రాన్, నవంబర్ 20 : సీఎం కేసీఆర్‌కు తూప్రాన్ నుంచి భారీ మెజార్టీ అందివ్వాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ అన్నారు. సోమవారం తూప్రాన్ మున్సిపాలిటీ 3, 14వ వార్డుల నుంచి ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుంచి కేసీఆర్ ప్రాతినిథ్యం వహించడంతోనే తూప్రాన్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బీజేపీ, కాంగ్రెసోళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపాలిటీ పరధిలోని పలు వార్డుల కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వెంకటాయపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

## తనిఖీలో రూ. 25 లక్షల నగదు సీజ్



సీజ్ చేసిన నగదుకు సంబంధించి రసీదును అందజేస్తున్న ఎస్సై కమలాకర్ రెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 20 : సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 25 లక్షల నగదును మనోహరాబాద్ పోలీసులు సీజ్ చేశారు. మనోహరాబాద్ ఎస్సై కమలాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు చెందిన కలకుంట్ల నరేందర్ తండ్రి లింగారావు రూ. 25 లక్షల నగదును హైదరాబాద్ నుంచి కామారెడ్డికి ఆర్టీసీ బస్సులో తరలిస్తున్నాడు. సోమవారం కాళ్లకల్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేస్తుండగా, నరేందర్ వద్ద పట్టుబడిన రూ. 25 లక్షల నగదును సీజ్ చేశారు. నగదును గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేసి, ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారమందించారు.

# గజ్వేల్‌లో ప్రజాతీర్పు ఏకపక్షమే

గజ్వేల్ అర్బన్, నవంబర్ 20 : గజ్వేల్‌లో ప్రజాతీర్పు ఏకపక్షమేనని గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ 18వ వార్డులో రోడ్‌షో భాగంగా కార్యకర్తలు, మహిళలతో కలిసి డ్యాన్స్‌లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్‌తో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. నిరంతరం విద్యుత్, ఇంటింటికీ తాగు, సాగునీరు, విశాలమైన రహదారుల నిర్మాణంతో గజ్వేల్ ప్రజల కష్టాలు తొలిగిపోయాయని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడంతోపాటు అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. గజ్వేల్‌లో ప్రజాతీర్పు ఏకపక్షమేనని, సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో ప్రజలు మూడోసారి గెలిపిస్తారన్నారు. మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోను విజయవంతం చేసిన ప్రజలకు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, నాయకులు విష్ణు, భిక్షపతి, మల్లేశం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



18వ వార్డు నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి

## రెడ్డిపల్లిలో గోమాతకు పూజలు



కార్తిక మాసం పురస్కరించుకొని చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం గోమాతకు పూజలు నిర్వహించారు. శభరిమాత భజన మండలి భక్తులు అంజనేయులు, గోవర్ధన్, పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

-చేగుంట, నవంబర్ 20